ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 22.02.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ ప్రమాదంలో గాయపడ్డ వారికి సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి.
2. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి అధికార పక్షం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతి నెలా తన మనసులోని ఆలోచనలను ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.
4. బీసీ కులగణన, బీసీ రిజర్వేషన్లపై BC నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగుతోంది.

------------------------

**SRISHAILAM ACCEDENT**

నల్గొండ జిల్లాకు సాగు తగు నీరందించే శ్రీశైలం ఎడమగట్టు కాలువ **(SLBC)** టన్నెల్ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఉదయం ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద పైకప్పు కూలడంతో పలువురు కార్మికులు గాయపడ్డారు.

ప్రమాద సమయంలో అక్కడ 50 మంది కార్మికులు ఉన్నారని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. దీని గురించి మా ఆకాశవాణి ప్రతినిధి జి. రామకృష్ణ మాట్లాడుతూ....

**VOICE CAST**

ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, ఇరిగేషన్ విభాగం అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు అందించాలని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, పలువురు అధికారులు ప్రత్యేక హెలీకాప్టర్ లో ప్రమాదం జరిగిన ప్రాంతానికి బయలుదేరారు.

**MSL, PTC, NALGONDA**

----------------------------

**KAVITHA SLBC**

ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం దురదృష్టకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత అన్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఈ ప్రమాదంపై వెంటనే స్పందించాలని కోరారు. ఇంకా 9 కి.మీ.లకు పైగా టన్నెల్ తవ్వాల్సి ఉందని, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కవిత అన్నారు.

**MSL**

-------------------------

**KTR-ఆర్థిక స్థితి:**

రాష్ట్రం ఆర్థిక పరిస్థితి గురించి అధికార పక్షం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు K తారక రామారావు ఆరోపించారు. హైదరాబాద్ లో ఆయన ఈ రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందనీ, అప్పులలో ఉందనీ కాంగ్రెసు నాయకులు అవాస్తవాలు చెబుతున్నారని ఆరోపించారు. అయితే, ఇటీవల ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విడుదల చేసిన రాష్ట్ర గణాంకాల నివేదిక- statistical abstract ఈ ఆరోపణలు తప్పని రుజువు చేసిందనీ పేర్కొన్నారు. గత పదేళ్ళలో GDP 5.1 శాతానికి పెరిగిందనీ, తలసరి ఆదాయం పెరిగిందనీ, కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల వల్ల వ్యవసాయ విస్తరణ జరిగిందనీ KTR చెప్పారు. ఇక రాష్ట్ర స్వంత ఆదాయ వనరుల సమీకరణలో తెలంగాణా దేశంలోనే అగ్ర స్థానంలో ఉందని RBI నివేదిక పేర్కొందనీ వివరించారు. రాష్ట్ర GSDP పదేళ్ళలో దాదాపు మూడు రేట్లు పెరిగిందనీ చెప్పారు. రాష్ట్రం ప్రభుత్వం కడుతున్న అప్పుల విషయంపై కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవాస్తావాలు చెబుతున్నారని KTR ఆరోపించారు.

**MSL**

---------------------------

**TPCC**

తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం వాయిదా పడింది. హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయం- గాంధీభవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ రోజు ఈ సమావేశం జరగాల్సి ఉంది.

శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశాన్ని వాయిదా వేయాలని నిర్ణయించినట్లుగా PCC ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నెల 27 న MLC ఎన్నికలు పూర్తయ్యాక తిరిగి ఈ సమావేశాన్ని నిర్వహిస్తామని, త్వరలో సమావేశ తేదీని ప్రకటించనున్నట్లు PCC పేర్కొంది.

**PN**

-----------------------------

**T-SAT**

రానున్న పదో తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని టీశాట్ ఛానెల్... ఈ ఉదయం 9.30 గంటల పదో తరగతి పాఠాలు ప్రసారం చేస్తోంది. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగే ఈ ప్రసారాల్లో, పాఠాలతో పాటు, వార్షిక పరీక్షలకు సంబంధించి మెలుకువలు బోధిస్తునారు. విద్యార్థులు టీశాట్ ప్రసరాలను వీక్షించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది.

**PN**

---------------------------

**YADADRI MAHAKUMABHISHKAM**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో రేపు జరగనున్న దివ్య విమాన స్వర్ణ గోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం

సంప్రోక్షణ నిర్వహించిన తర్వాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీ సుదర్శన దివ్య విమాన స్వర్ణ గోపురాన్ని ఆవిష్కరిస్తారు. సంప్రోక్షణ మహోత్సవం నేపథ్యంలో ఉదయం సాయంత్రం బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్లు ఆలయ అధికారలు తెలియజేశారు.

**PTC, YADADRI**

---------------------------

**EYE TESTS**

ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల్లో దృష్టిలోపం నివారించడానికి, సిరిసిల్లా జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల కోసం కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, ఆ జిల్లా DCHS డాక్టర్ పి. పెంచలయ్య తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్రీయ బాల్ స్వస్థ కార్యక్రమంలో వేములవాడ ఏరియా ఆసుపత్రి, సిరిసిల్ల జిల్లా ఆసుపత్రిలలో విద్యార్థుల కోసం ఆయన ఈ రోజు కంటి వైద్య శిబిరాలు ప్రారంభించారు.

**PTC,SIRICILLA**

---------------------------

**MAN KI BATH**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నెల నెలా తన మనసులోని భావాలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు

ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 119వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, ఐ అండ్ బి మంత్రిత్వశాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే ప్రాంతీయ భాషల్లో ఈకార్యక్రమం అనువాదం ప్రసారం అవుతుంది. రేపు రాత్రి 8 గంటలకు కూడా తెలుగు అనువాదం పున: ప్రసారమవుతుంది.

**NSD**

--------------------

**BC కుల గణన:**

బీసీ కులగణన, బీసీ రిజర్వేషన్ల అంశాలపై BC నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ప్రారంభం అయింది. హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ఏర్పాటయిన ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, పార్లమెంటు సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పార్లమెంటు మాజీ సభ్యులు వి.హనుమంతరావు, BC శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. రాష్ట్రంలో చేపట్టిన కులగణన, BC లకు 42 శాతం రిజర్వేషన్ల అంశం సంబంధిత అంశాలను ఈ సమావేశం చర్చిస్తోంది. సమావేశ నిర్ణయాలు వెలువడాల్సి ఉంది.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో కుల గణనను విజయవంతంగా నిర్వహించామని, దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని అన్నారు.

-------సౌండ్ బైట్ -----------

**MSL**

-------------------------

**WEATHER UPDATE**

రాష్ట్ర వ్యాప్తంగా రేపు, ఎల్లుండి అక్కడక్కడ ఉదయం సమయంలో పొంగమంచు ఏర్పడే అవకాశం ఉందని, గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతల్లో పెద్ద మార్పు ఉండదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. కాగా, వచ్చే నెల ఒకటో తేది నుంచి ఎండ తీవ్రత పెరుగుతుందని అంచనా వేసింది. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా 35.3 డిగ్రీల నుంచి 38.2 డిగ్రీ సెల్సియస్ వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేటలో అత్యధికంగా 38.2 డిగ్రీలు, జగిత్యాల, నిర్మల్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో కూడా 38 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**PN**

---------------------

**SRIDHAR BABU**

నిరుద్యోగ పట్టభద్రులకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి టాస్క్, శ్రీ సత్యసాయి సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో డేటా ఇంజనీర్ లో ఉచిత శిక్షణ ఇస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. డేటా ఇంజనీరింగ్ టూల్స్, క్లౌడ్ టెక్నాలజీస్, డేటా విజువలైజేషన్ అంశాలపై

పట్టభద్రులకు 90 రోజులపాటు ఈ శిక్షణ ఉంటుందని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు నియామకాలు కల్పిస్తామని, 2021 నుంచి 2024 మధ్యలో బీఎస్సీ, ఎంఎస్సీ, బీటెక్, ఎంటెక్, ఎంసీఏ ఉత్తీర్ణులైన పట్టభద్రులు మార్చి1 లోపు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు.

**PN**

------------------------

**KUNAMNENI**

రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు అండగా నిలబడాలని, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. నిన్న సాయంత్రం సిరిసిల్ల జిల్లా వేములవాడలోని గుమ్మిపుల్లయ్య భవన్ లో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ జిల్లా మహాసభలో ఆయన మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికులకు కొత్త లేబర్ కార్డులు ఇవ్వాలని, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలన్నారు. సహజ మరణానికి5 లక్షలు, ప్రమాదంలో చనిపోతే 10 లక్షలు ఇవ్వాలని, 55 ఏండ్లు నిండిన కార్మికులకు 5 వేల రూపాయిల పెన్షన్ ఇవ్వాలని కోరారు.

**PTC, SIRICILLA**

----------------------

**PROPERTY TAX**

ఆస్తి పన్ను చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ మహానగర పాలక సంస్థ-జీహెచ్ఎంసీ నిర్ణయించింది. ఇప్పటికే 6 లక్షల మంది భవన యజమానులకు, ట్రేడ్ లైసెన్స్ తీసుకోని, రెన్యువల్ చేసుకోని మరో లక్షన్నర మందికి నోటీసులు ఇచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీహెచ్ఎంసీ పరిధిలో 19 లక్షల 50 వేల మంది ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఉండగా ఇప్పటి వరకు 13 లక్షల మందే పన్ను చెల్లించారని జీహెచ్ఎంసీ తెలిపింది. మొండి బకాయిలున్న 100 హోటళ్లు, విద్యా సంస్థలు, ఆస్పత్రులు, భవనాలను ఇప్పటికే సీజ్ చేసినట్లు పేర్కొంది.

**DESK**

-----------------------

**NIRMAL SUMMER**

వేసవి కాలం సమీపిస్తున్నందున ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. నిన్న సాయంత్రం సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... వేసవి కాలంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో నీటి లభ్యత తగ్గడం, నీటి మట్టాలు పడిపోవడం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**PTC, Nirmal**

---------------------

**NAGAR KARNOOL SP**

నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లల పరిధిలో ఈ రోజు నుండి స్పెషల్ డ్రైవ్ ప్రారంభిస్తున్నట్లు ఆ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ తెలిపారు. మైనర్లు నడిపే వాహనాలను, డ్రంక్ అండ్ డ్రైవ్, నెంబర్ ప్లేట్ లేకుండా బండి నడిపే వారి వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు. జిల్లా ప్రజలు రోడ్డు భద్రత నియమాలను, జాగ్రత్తలను పాటించాలని ఎస్పీ కోరారు.

**PTC, NGKR**

-------------------